నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 25 | మార్చి | 2024 | పేజీలు : 8




## తెరవాల్సింది కాంగ్రెస్ పార్టీ గేట్లు కాదు ప్రాజెక్టుల గేట్లు

మాజీ మంత్రి హరీష్ రావు

కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, కడియం శ్రీహరి, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి




2లో



# పొలిటికల్ హోలీ

**ఉమ్మడి జిల్లాలో అసక్తికరంగా సాగుతున్న రాజకీయ కేళీ**

**నేతల మెడలో రంగులు మారుతున్న కండువాలు**

**పార్టీల మధ్య చోటు చేసుకున్న మార్పులు**

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 24, మేజర్ న్యూస్ : హోలీ .... హోలీల రంగ హోలీ చమ్మకేళీర హోలీ అంటూ రంగులు చల్లు కుంటూ అనందాలను పంచుకునే పండుగ రానే వచ్చింది. ఈ సారి పండుగ రంగు లతో పాటు పొలిటికల్ కలర్స్ కూడా మారుతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గులాబీ క్రమంగా వెలిసిపో తుండగా కాషాయం కాంతి విరజమ్ముతుంది. సరికొత్తగా కాంగ్రెస్ పార్టీ మెరిసిపోవడమే కాకుండా నేతల కండువా కలర్ మారుతుంది. అయితే రాజకీయం రంగులు మారడం సాధారణమే. కానీ ఈ సారి ఊహించని విధంగా మూడు పార్టీల మధ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఉమ్మడి జిల్లా లో హోలీ వేల రాజకీయ కేళీ అసక్తి కరంగా సాగు తుంది. నేతల మెడలో రంగులు

మిగతా 2లో..



## నిలువ నీడ లేకపాయే

స్మశాన వాటికలోనే మృతదేహంతో బంధువులు

ఖర్మ,కాండలు ఎలా చేయాలి...?

ఇంటి నిర్మాణం కోసం అనుమతి ఇవ్వాలి



2లో

## క్రీడాల ద్వారా సమిష్టితత్వం పెరుగుతుంది

రాబోయే ఎన్నికలలో సమర్థవంతంగా పని చేయాలి

ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ ఐపీఎస్



7లో



# రంగుల కేళీ హోలీ

**హోలీ ఆయారే.... నేడు హోలీ**

**వేడుకలకు సిద్దమైన చిన్నా...పెద్దా**

**సహజ సిద్దమైన రంగులే మేలు**

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 24, మేజర్ న్యూస్: రంగుల పండుగానే రానే వచ్చింది. ప్రకృతితో అనుబంధం పెనవేసుకున్న రంగుల కేళీ హోలీ ఆడుకోవడానికి

మిగతా 2లో..

# పొలిటికల్ హోలీ

మొదటి పేజీ తరువాయి..
మారుతున్న కండువాల పైనే చర్చ కొనసాగుతుంది.

### వెలవెల బోతున్న గులాబీ ....

రాష్ట్రంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దశాబ్దం పాటు గులాబీ పార్టీ ఓ వెలుగు వెలిగింది. గల్లీ నుంచి అసెంబ్లీ దాకా ఎటు చూసినా గులాబీ గుబాళిం చేది. ప్రజాప్రతినిధులు, బడా నేతల దగ్గరి నుంచి సామాన్య కార్యకర్తల మెడ ల నుంచి భుజాల మీదిగా పింక్ కండువా దర్జాగా ఉండేది. పార్టీ కార్యాలయాల్లో కుర్చీల నుంచి చివరకు వారు నడిపించే కారులోనూ ఆ రంగు తళుక్కుమనేది. అసలు ఆ రంగు కనిపిస్తేనే సర్కార్ ఆఫీసుల్లో పనులు అయ్యేవి. చాలా మంది గులాబీ రంగు కే గులామ్‌లుగా మారేవారు. పదేళ్ల పాటు ఓ వెలుగు వెలిగిన గులాబీ రంగు వెలిసి పోతుంది. తాను అందలమెక్కించిన ఎంతో బలంగా నమ్ముకున్న నేతల మెడల్లో నుంచి దీనంగా జారి పోతుంది.

### కాంతి పుంజంలా మెరుస్తున్న కాషాయం....

పేలవంగా ఉండే బిజేపి ఒక్కసారిగా పుంజుకుంది. కాంతి పుంజంలా మెరుస్తుంది. దశాబ్దాలుగా కనిపించి కనిపించినట్టు పేలవంగా ఉండే బిజేపి ఒక్క సారి పుంజుకుంది. మోడీతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బిజేపి కాంతి పుంజంలా వెలుగుతుంది. ఆయోధ్యలో రామాలయ నిర్మాణం, మోదీ హవా కొనసాగడంతో బిజేపి పుంజుకుంది.


### మెరుస్తున్న కాంగ్రెస్ ....

గులాబీ కండువా ఉన్న మెడలో ఇప్పుడు మూడు రంగుల కండువా పడుతుంది. ఇక ఖతం ఆ మూడు రంగులు ఇక పాత ముచ్చటే మళ్లీ ఎన్ని హోలీ పండుగలొచ్చినా ఆ రంగులు మాత్రం కనిపించవు అనే స్థాయికి త్రివర్ణం కాంగ్రెస్ పడిపోయింది.అలాంటి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికా రంలోకి రావడమే కాకుండా ఉమ్మడి జిల్లాలో మెజార్టీ స్థానాలను గెలుచు కుంది. ఉమ్మడి జిల్లాలో హోలీ త్రివర్ణ శోభితమవుతుంది. మొన్నటి దాకా గులాబీ కండువా ఉన్న మెడలో ఇప్పుడు మూడు రంగుల కండువా పడుతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ కు చెందిన గు లాబీ నేతలు జోరుగా పార్టీని వీడుతున్నారు. పలు పదవుల్లో ఉన్న వారూ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. కారులో మిగిలిన నేతల్లో కంగారు కనిపిస్తోంది.ఇక తామూ ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిందేనంటున్నారు. రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ రంగు మారిపోంది. ఇప్పుడు మూడు రంగుల జోరు మళ్లీ కనిపిస్తోంది. పాత దోస్తులను కలుపుకొంటూ కాంగ్రెస్ పార్టీ మళ్లీ పూర్వ వైభవం తెచ్చుకుంది.

## నిలువ నీడ లేకపాయే...

కేసముద్రం, మార్చి 24, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం విలేజ్ కు చెందిన రుక్కమ్మ అనే ఓ వృద్ధురాలు మృతి చెందగా నిలువ నీడ లేక,మృతదేహం పెట్టే చోటు లేక, స్మశాన వాటిక లోనే మృతదేహం పెట్టిన తీరు చూపరులను కలచివేసింది. వివరాలలోకి వెళితే... కేసముద్రం విలేజ్ కు చెందిన,నిరుపేద కుటుంబానికి చెందిన రాంగోజు ఉపేంద్ర నిలువ నీడలేక కేసముద్రం స్టేషన్ లోని ఓ ఇంటిలో అద్దెకు ఉంటుంది. ఉపేంద్ర అత్త రుక్కమ్మ అనారోగ్యంతో బాధపడుతూ, వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. నిలువ నీడలేని ఉపేంద్ర తన అత్త రుక్కమ్మ మృతదేహాన్ని కేసముద్రం స్టేషన్ లో తను అద్దెకు ఉంటున్న ఇంటికి తీసుకురాగా ఇంటి యజమాని మృతదేహాన్ని తన ఇంటి వద్ద వేయడానికి అంగీకరించక పోవడంతో చేసేదేమీ లేక మృతదేహాన్ని కేసముద్రం విలేజ్ లోని స్మశాన వాటికకు తరలించారు. విషయం తెలుసుకున్న బంధువులు,గ్రామస్తులు స్మశాన వాటికకు వెళ్లి వారి పరిస్థితిని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ..నిరుపేద కుటుంబానికి చెందిన ఉపేంద్రకు గత ప్రభుత్వం 75 గజాల ఇంటి స్థలం మంజూరు చేసి ఇంటి స్థల నివాస పట్టాను సైతం పంపిణీ చేసినట్లు తెలిపారు.ఉపేంద్ర పేరుపై పట్టా కేటాయించారు కాని ఇంటి నిర్మాణం కోసం అనుమతి ఇవ్వకపోవడంతో సంబంధిత స్థలంలో ఇంటి నిర్మాణం చేయలేకపోయారు. ఫలితంగా ఉపేంద్ర తన అత్త రుక్కమ్మ మృతదేహాన్ని ఎక్కడ పెట్టాలో తెలియక తప్పనిసరి పరిస్థితుల్లో మృతదేహాన్ని స్మశాన వాటికలో పెట్టాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉపేంద్ర భర్త చనిపోయినప్పుడు సైతం మృతదేహాన్ని రోడ్డుపై పెట్టాల్సిన దుస్థితి నెలకొందని మృతురాలు రుక్కమ్మ ఖర్చ,కాండలు ఎక్కడ,ఎలా నిర్వహించాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి వెంటనే నిరుపేదలకు పంపిణీ చేసిన ఇంటి స్థలంలో ఇంటి నిర్మాణం చేసేలా ఉత్తర్వులు జారీ చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.కాగా మృతురాలు రుక్కమ్మ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం అంతర్యామి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



పరకాల (సంగెం), మార్చి 24, సూర్య న్యూస్: హనుమకొండ భవాని నగర్ లోని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో ఆదివారం సంగెం మండలం కుంటపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయ కులు సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి అధ్యక్షతన మండల సీనియర్ నాయకులు గుమ్మడి హరిబాబు, అచ్చ నాగరాజు, జున్న కొమురుమల్లు సమక్షంలో కుంటపెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంతల ప్రతాప్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీ ఆర్ ఎస్ పార్టీకి చెందిన ఎలుగోయ లింగయ్య, జున్న దేవేందర్ ,గోపతి మల్లయ్య, పెంతల సంపత్, ఎరుకల కుమారస్వామి, ఎరుకల శంకర్ లింగం, పెంతల మోహన్ ,కరుదురి కుమారస్వామి, గోనె కొమురయ్య తోపాటు 50 మంది చేరారు. వారికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కుంటపల్లి గ్రామ నాయకులు జున్న యాకయ్య, ఉపాధ్యక్షుడు జున్న రమేష్, జక్క శ్రీనివాస్ ,కావట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.



## రంగులకేళీ హోలీ

మొదటి పేజీ తరువాయి..
చిన్నా, పెద్ద తేడా లేకుండా సిద్దమవుతున్నారు. ఉమ్మడి జిల్లాలో కాముని దహనం ముగిసింది. ఆదివారం రాత్రి ఉమ్మడి జిల్లా లోని ఆయా గ్రామాల్లో కామదహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. దీపావళి తరువాత దేశంలో అత్యంత వైభవంగా జరుపుకునే పండుగల్లో హోలీ ఒక్కటి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సోమవారం హోలీ వేడుకలు జరుపుకోవడానికి ప్రజలు సిద్దమవుతున్నారు.

### సహజ రంగులే మేలు...

హోలీ వేడుకల్లో ప్రాణాంతక రసాయనాలు వాడకూడదు. రంగుల పండుగ మోజులో కెమికల్స్ కలిపిన కలర్లను వాడితే ప్రమాదం తెచ్చుకున్నట్టే. మన పై రంగుల నుంచి వచ్చే పొగ కడుపులోకి పీల్చు కోవడం వల్ల ఊపిరితిత్తుల సమస్యలతో పాటు శ్వాస కోశ వ్యాధులతో ఇబ్బంది పడతారు. రంగులు ఎక్కువగా కంటిలో పడితే శాశ్వత అంధకారం సైతం రావచ్చు. అందుకే సహజ రంగులే మేలు అని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

## కార్పొరేషన్ చైర్మన్‌ని కలిసిన ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు




మంగపేట, మార్చి 24, సూర్య(మేజర్ న్యూస్):హైదరాబాద్ గాంధీ భవన్ లో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతంని ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పల్లికొండ యాదగిరి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి పాటుపడాలని కోరినట్లు యాదగిరి తెలిపారు.

## తెరవాల్సింది కాంగ్రెస్ పార్టీ గేట్లు కాదు

# ప్రాజెక్టుల గేట్లు



తొర్రూర్ మార్చ్ 24 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి నియోజకవర్గం లోని దేవరుప్పుల మండలం ధరావత్ తండా గ్రామపంచాయతీ పరిధిలో నీళ్ల లేక ఎండిపోయిన రైతుల పంట పొలాలను మాజీమంత్రు లు, తన్నీరు హరీష్ రావు, పాలకుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, కడియం శ్రీహరి (ప్రస్తుత స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే), సత్యవతి రాథోడ్ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిలతో కలిసి ఎండిన పంట పొలాలను చూసి తన్నీరు హరీష్ రావు ఆందోళన వ్యక్తం చేసినారు. కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు గేట్లు తెరవడం కాదు. ప్రాజెక్టుల గేట్లు తెరిచి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేసినారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణలో 180 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని కేసీఆర్ హయాంలో రైతులు సుఖ సంతోషాలతో ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక రైతులకు కష్టాలు పెరిగినయని రైతుల కోసం కష్టపడ్డ నాయకుడు కేసీఆర్ అని ముఖ్యమంత్రికి మంత్రులకు ఎమ్మెల్యేలకు రైతులను ఆదుకోవాలని సోయి లేదని, అన్నారు. రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల నష్టపరిహారం ఇచ్చి వడ్లను 500 రూపాయలు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. ప్రతి మహిళలకు 2500 రూపాయలు నెలకు ఇస్తామని వృద్ధులకు 4000 రూపాయలు పింఛన్ ఇస్తామని , రైతులకు పంట సాయం కింద 15 వేల రూపాయలు , ఇస్తామని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చి నంక హామీలను పక్కన పెట్టిందని అన్నారు. వంద రోజులలో పథకాల అమలు చేస్తామని వంద రోజులు దాటిన మహిళలకు వృద్ధులకు వికలాంగులకు రైతులకు తీవ్ర నిరాశ ఎదురైంది అన్నారు. రైతులను ఆదుకోవాలని అవసరమైతే రాబోయే రోజుల్లో ప్రజా ఉద్యమానికి టిఆర్ఎస్ శ్రీకారం చుడుకుందని రైతులతో సచివాలయాన్ని ముట్టడి చేస్తామని అన్నారు.

# కాకతీయుల కట్టడాలను భావితరాలకు అందించాలి

## ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

## కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులకు అండగా ఉంటాం

## డాక్టర్ లలితా దేవి రాజేశ్వరప్రసాద్

గణపురం మార్చి 24 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కట్టడాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోటగుళ్ళు ఆలయ పోషకులు పరకాల లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ లలితాదేవి రాజేశ్వర్ ప్రసాద్ దంపతులు అన్నారు. శివరాత్రి ఉత్సవాల విజయవంతమైన సందర్భంగా ఆదివారం కోటగుల్లు పరిరక్షణ కమిటీ తో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ లలితాదేవి దంపతులతో పాటు భూపాలపల్లి జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా ఆలయంలో తమ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం ఎంతో ఉత్సాహంతో పనిచేస్తున్న కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని కమిటీ సభ్యులందరికీ తాము అండగా




ఉంటామని వారన్నారు. సమావేశం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ లలితా దేవి రాజేశ్వరప్రసాద్ దంపతులతో పాటు డాక్టర్ కోడూరు నవీన్ కమార్ లను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






# ఘనంగా మట్టల ఆదివారం పండుగ వేడుకలు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మట్టల ఆదివారం పండుగ వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు మండల కేంద్రంలో గల యోహాను పరిశుద్ధ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేపట్టారు. అనంతరం భక్తులు పూలతో అలంకరించిన ఈత మట్టలను పట్టుకొని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. రోడ్డు పొడవునా ఏసుప్రభును స్మరించుకుంటూ పాటలు అలపించారు. అనంతరం మందిరంలో ప్రార్థనలు నిర్వహించారు. భక్తులకు రేవ సహోదర్ వర్తమానాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అన్నగారు స్వప్న, వరంగల్ గ్రూప్ సెక్రెటరీ ఆకుల అశోక్, పాస్టేట్ సెక్రటరీ గోపు శ్రీనివాస్ రెడ్డి, పాస్టేట్ ట్రెజరర్ బండారు బిక్షపతి, గట్ల రవీందర్, గట్ల హనోక్, మర్రి రమేష్, గట్ల ప్రీతం, శంకేసి రంజిత్ కుమార్, జన్ను రవి, శ్రీనివాస్, ముదురుకోళ్ల సాంబయ్య, పందెం అనిల్, గాండ్ల మంజుల,సిస్టర్ స్వరూప రాణి, ఆకుల సుభాషిని, గోపు జ్యోతి, మర్రి నర్మద, స్వప్న,



హేమలత, హాసిని, తదితరులు పాల్గొన్నారు.



# నీలం వసుంధర స్మారక జ్ఞాపకార్థం బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

హనుమకొండ టౌన్, మార్చి 24, మేజర్ న్యూస్ : నీలం వసుంధర స్మారక జ్ఞాపకార్థం బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ సాదుల ప్రకాష్ తెలిపారు. ఆదివారం జెఎన్ఎస్ గ్రౌండ్ లో నీలం వసుంధర స్మారక జ్ఞాపకార్థం నిర్వహించిన బాల్ బ్యాడ్మింటన్ పోటీల సందర్భంగా సాదుల ప్రకాష్ మాట్లాడుతూ క్రీడల పట్ల ఎంతో ఆసక్తి కనబరుస్తూ క్రీడలలో చురుగ్గా పాల్గొనే వసుంధర ఆత్మీయులం దరికీ దూరం అవడం ఎంతో బాధాకరమన్నారు. వసుంధర జ్ఞాపకార్థం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నామని రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఎర్రగట్టు స్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరభద్రయ్య, ఉమ్మడివరం జిల్లా జనరల్ సెక్రెటరీ వీరన్న, ఉపాధ్యక్షులు గుత్తికొండ సాంబయ్య, శ్రీనివాస్ రెడ్డి, పులేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల పాలనలో వైఫల్యం చెందిన కాంగ్రెస్

### భవిష్యత్తు భా.జ.పా.దే.

### జన బలం నాయక గణం మోడీ పాలన వైపే

### పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్.. లేగా. రామ్మోహన్ రెడ్డి

### పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్.. పూసల శ్రీమాన్

తొర్రూర్ మార్చ్ 24 మేజర్ న్యూస్ (సూర్య): వంద రోజుల పాలనలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వైఫల్యం చెందిందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి లేగా రాం మోహన్ రెడ్డి తెలిపారు.ఈరోజు తొర్రూరులో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ఆద్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ సాధ్యం కాని హామీలను ఇచ్చి రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసింది అని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఝాన్సీ,యశస్విని ల నాయకత్వం పై విశ్వాసం రోజు రోజుకు తగ్గిపోతుంది అని,దొర పాలన పోయి దొరసాని పాలన వచ్చింది అని, పాలకుర్తి ప్రజలు పెనం మీదినుంచి పొయ్యి లో పడ్డట్లయిందని ఎద్దేవా చేశారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎర్రబెల్లి దయాకర్ రావు జైలుకెళ్ళడం ఖాయమని, తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.వరంగల్ పార్లమెంటు సీటును రెండు లక్షల మెజారిటీ తో బీజేపీ గెలువబోతుంది అని ధీమా వ్యక్తం చేశారు.ఈనెల 27న తొర్రూరు లో బీజేపీ లో వివిధ పార్టీలకు చెందిన మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ లు, కౌన్సిలర్ లు,ఆయా పార్టీల జిల్లా,మండల నాయకులు పెద్ద ఎత్తున చేరుతున్నారని తెలిపారు.రాబోవు తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో బీజేపీ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కన్నయ్య, జిల్లా నాయకులు రంగు రాములు , సాయిని ఝాన్సీ, తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్ , రూరల్ మండలం అద్యక్షుడు బొచ్చు సురేష్ , అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, బేడ బుడుగజంగం జాతీయ నాయకులు కిన్నెర యాదగిరి, ఎస్సీ మోర్చా అద్యక్షుడు మంగళపల్లి యాకయ్య, జిల్లా,మండల నాయకులు నవీన్ రెడ్డి ,గడల శేఖర్, గట్ల భరత్, నూనె అనిల్,యువ మోర్చా అర్బన్ అద్యక్షుడు కాగు నవీన్,శక్తి కేంద్రం ఇంచార్జీలు విజయ్ కుమార్,వినయ్ శర్మ, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రాజ్ కుమార్, యువ మోర్చా అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్,బూత్ కమిటీ అధ్యక్షులు గంధం రాజు, శ్రీనాథ్, సంతోష్, శ్రీనివాస్ చారి,, శ్రీనివాస్, రాజేందర్, విశాల్,తేజస్,రాజ్ కుమార్, నాగేష్, జగదీష్, దేవరుప్పుల మండల అధ్యక్షులు కాసాని సత్తెన్న,నర్సింహ చారి,సోషల్ మీడియా కన్వీనర్ లు శివ,భాస్కరా చారి, రూరల్ మండలం ఉపాధ్యక్షులు విష్ణు, కార్యదర్శి గట్టు రాంబాబు ,సిహెచ్ రాజు కార్తీక్ సతీష్, సంతోష్ , గణేష్, సుమన్ , తూర్పాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.






### ట్రాక్టర్ అదుపు తప్పి ఎస్ఆర్ఎస్పి కాలువలో పడి

## డ్రైవర్ మృతి చెందిన విషాద సంఘటన

మహబూబాబాద్, టౌన్, మార్చి 24,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. పట్టణం లోని వడ్డెర కాలానికి చెందిన అశోక్ (20) ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే ఉదయం వేల పనుల కోసం



ట్రాక్టర్ నడుపుకుంటూ వెళ్తున్న క్రమం లో ట్రాక్టర్ అదుపు తప్పు కాలువలో పడి ట్రాక్టర్ డ్రైవర్ అశోక్ అక్కడిక్కడే మృతి చెందాడు. అశోక్ మృతితో వడ్డెర కాలనీలో విషాదచాయలు అలుముకున్నాయి. ఈ ప్రమాదన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

# హోలీ పర్వదినాన కోనాపురంలో జాతర ప్రారంభం...!



### శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి మొక్కులు చెల్లించుకొనున్న భక్తులు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని కోనాపురం గ్రామంలో ఊరబోడు గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రారంభం కానుంది. ఇప్పటికే గుట్టపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మిల కల్యాణ వేడుకలను ఈనెల 21న గురువారం రాత్రి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభోపేతంగా నిర్వహించారు. నేడు





25న సోమవారం హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని గుట్టపై జాతర వేడుకలు ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. అదేవిధంగా సాయంత్రం వేళలో గుట్ట చుట్టూ ఎడ్ల బండ్ల ప్రదక్షిణ ఉంటుంది.భక్తులు పెద్ద సంఖ్యలో జాతరకు హాజరై స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటారు. 29న శుక్రవారం ఉత్సవ విగ్రహాలతో గుట్ట చుట్టూ రథం తిరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ బాధ్యులు కోరారు.

# కేసముద్రం మండల ముస్లిం కుల సంఘం

# నూతన కమిటీ ఎన్నిక



## అధ్యక్షులుగా షేక్ ఖాదర్

కేసముద్రం, మార్చి 24, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ముస్లింలు ఆదివారం కేసముద్రం విలేజ్ మసీదు వద్ద సమావేశం నిర్వహించి ముస్లింలు ప్రధానంగా ఎదుర్కొంటు న్న వివిధ సమస్యల గురించి చర్చించారు. అనంతరం గౌరవ సలహాదారులుగా కేసముద్రం స్టేషన్ కు చెందిన మహమ్మద్ హఫీజ్, పెనుగొండ గ్రామానికి చెందిన షేక్ జావిద్ పాషలను ఎన్నుకోని,గౌరవసలహా దారులు,గ్రామ కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో కేసముద్రం మండల ముస్లిం కుల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షులుగా అర్పనపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాదర్, ఉపాధ్యక్షులుగా షేక్ మైబు సుభాని (అమీనా పురం), సయ్యద్ ఖాదర్ (పెనుగొండ), మహమ్మద్ యాకూబ్ పాషా (ఉప్పరపల్లి),షేక్ సర్వర్ (కేసముద్రం విలేజ్), ప్రధాన కార్యదర్శిగా కేసముద్రం స్టేషన్ కు చెందిన షేక్ నయీం, సహాయ కార్యదర్శులుగా మహమ్మద్ అంకూస్ (రంగాపురం), మహమ్మద్ గఫార్ (కేసముద్రం స్టేషన్), షేక్ బాష్మియా (మహమూ ద్ పట్నం),



మహ్మద్ యాకూబ్ పాషా (కల్వల), కోశాధికారిగా షేక్ అక్బర్ (కేసముద్రం విలేజ్), సభ్యులుగా సయ్యద్ యాకూబ్ పెనుగొండ, మహమ్మద్ జావిద్ కేసముద్రం విలేజ్, మహమ్మద్ రఫీ కేసముద్రం విలేజ్, మహమ్మద్ నబిసాబ్ అర్పనపల్లి, మహమ్మద్ ఖాజా రంగాపురం, మహమ్మద్ సైదులు కోరుకొండపల్లి, డాక్టర్ మహమ్మద్ తాజుద్దీన్ ఇంటికన్నె, సలీం పాషా ఉప్పరపల్లి, మహమ్మద్ అమీర్ అర్పనపల్లి, షేక్ రఫీ అన్నారం, షేక్ చాంద్ పాషా అర్పనపల్లి, షేక్ సలీం అమీనా పురం ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం కుల సంఘం మండల అధ్యక్షులు షేక్ ఖాదర్ మాట్లాడుతూ.. మండలంలోని ముస్లింల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



## హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

### కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి టౌన్ మార్చి 24 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా ప్రజలందరూ హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలనిజిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. ఆదివారం ఆయన జిల్లా ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూవసంత ఋతువును స్వాగతిస్తూ జరుపుకునే హోళీ పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు హోళి పండుగ జరుపుకునేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని రసాయనాలతో చేసిన రంగులు వాడడం వల్ల ఆరోగ్య సంబంధమైన సమస్యలు వచ్చే అవకాశం ఉందని అందువల్ల సహజ సిద్ధమైన రంగులను వాడాలని తెలిపారు. చిన్న పిల్లలు రంగులు చల్లుకునే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. (రంగోలి ఆడిన) రంగులు చల్లుకున్న తదుపరి పిల్లలు, యువకులు చెరువులు బావులు, కాలువల్లో స్నానాలకు వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని, సంతోషం మాటున ప్రమాదం పొంచి ఉందని, ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు, నియంత్రణ చేయాలన్నారు. ఈ రంగుల హోళి పండుగ వేళ ప్రతి ఒక్కరి జీవితాల్లో అనందపు రంగులు వెల్లి విరియాలని, ప్రజలందరూ ఆనందంగా, సంతోషంగా హోళీ పండుగ జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆకాంక్షించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నేడు సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ నర్సంపేట డిఈ శ్రీధర్, చెన్నారావుపేట ఏఈ జోగానంద్ లు ఆదివారం తెలిపారు. మండలంలోని చెన్నారావుపేట, అమీనాబాద్ గ్రామాలలోని విద్యుత్ సబ్ స్టేషన్ లపరిధిలో ఉదయం 8:00 గంటల నుండి 09:30 గంటల వరకు విద్యుత్ మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



చిట్యాల, మార్చి 24 మేజర్ న్యూస్: మండలం లోని జడలపేట గ్రామానికి చెందిన ఆకారపు రఘోత్తమచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని మిత్రులు కుటుంబానికి ఆదివారం తన స్నేహితులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కర్రు ప్రతాప రెడ్డి, కామిడి సతీష్ రెడ్డి, బొమ్మనపల్లి దశరథ రెడ్డి, అలవాల సారయ్య, యాంసాని శ్రీనాథ్, రాగిడి దేవేందర్ రెడ్డి, రాజయ్య పైడయ్య, వెంకటనర్సు, రాజేశ్వరరావు, తీగల రవీందర్, బయగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## భద్రకాళి అమ్మ వారిని దర్శించుకున్న ఇనగాల

పరకాల, మార్చి 24, సూర్య న్యూస్: భద్రకాళి దేవాలయాన్ని కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదివారం సందర్శించి శ్రీ భద్రకాళి అమ్మ వారిని దర్శించుకొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం పండితులు ఇనగాల కు అశీర్వచనం పలికారు. ఆలయ ప్రాంగణంలోని గోశాలలో గో సేవలో ఇనగాల పాల్గొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## కోర్టు తీర్పును ధిక్కరిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ వి సి కంపెనీ మేనేజర్ చల్ల జితేందర్ రెడ్డి



IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT PARKAL

Wednesday, this the 8th day of September, 2021.

Present:- SRI B.HUSSAIN, Prl. Junior Civil Judge, Parkal.

ORIGINAL SUIT No.28 OF 2020

Between:

1. M/s. Sri Venkateshwara Sales Corporation, a registered firm vide No.35 of 2015, represented by its Managing Partner Kandi Jithender Reddy.
2. Kandi Jithender Reddy, S/o. Thirupathi Reddy, Age: 50 years, Occu: Business, R/o. H.No.2-4-533, Ramnagar, Hanamkonda, Warangal city. (First and Managing Partner).
3. Kandi Manohar Reddy, S/o. Thirupathi Reddy, Age: 40 years, Occu: Business, R/o. H.No.2-4-525, Ramnagar, Hanamkonda, Warangal city. (Second partner)

... Plaintiffs

AND

Karka Ramana Reddy, S/o. Thirupathi Reddy, Age: 65 years, Occu: Agriculture, R/o. H.No.2-1-71/1, Saraswathi Nagar, Gopalpur, Hanamkonda, Warangal Urban.

... Defendant

This Suit having come before me for final hearing on 07.09.2021 in the presence of Sri P.Raji Reddy, learned Advocate for the plaintiffs, and the defendant is set ex parte, and upon hearing the arguments and perusing the material on record, and the matter having stood over for consideration till this day, this Court delivered the following:

:: JUDGMENT ::

The suit is filed by the plaintiffs against the defendant for specific performance of contract dated 12.04.2017, directing the defendant to

టేకుమట్ల మార్చి 24 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘువాపూర్ శివారులోని భూమిని విక్రయించిన వ్యక్తి రిజిస్ట్రేషన్ చేయకుండా కోర్టు తీర్పు సైతం దిక్కరిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎస్వీసీ సంస్థ మేనేజర్ చల్ల జితేందర్రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ. 2017లో రాఘువాపూర్ శివారులోని సర్వే నంబర్ 445లో గల 7 ఎకరాల 35 గుంటల గుట్ట భూమిని రాఘువాపూర్ గ్రామానికి చెందిన కర్క రమణారెడ్డి నుండి ఎస్ వి సి సంస్థ కొనుగోలు చేసిందని అన్నారు. అట్టి భూమిని రిజిస్టేషన్ కోసం రైతు కర్క రమణారెడ్డిని కోరగా అధనపు డబ్బులు కావాలని కంపెనీ యాజమాన్యాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాదని. గతంలో అధనపు నగదును ఇచ్చినా మరిన్ని డబ్బులు కావాలని కోరగా కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. స్పందించిన కోర్టు 2021 సెప్టెంబర్ 8న ఎస్వీసీ సంస్థకు రైతు రిజిస్ట్రేషన్ చేయాలని జడ్జిమెంట్ ఇచ్చినా ఇప్పటి వరకు భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాదని ఆవేదన వ్యక్తం చేసారు. కోర్టు తీర్పుకు వ్యతిరేఖంగా కంపెనీకి చెందిన భూమిలో దేవుడి విగ్రహాలను ఏర్పాటు చేసి భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నాడని అరోపించారు. కావున కోర్టు జడ్జిమెంట్ను దిక్కరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాని కోరారు. దీనిపై భూవిక్రయదారు కర్క రమణారెడ్డిని వివరణ కోరగా కేసు కోర్టులో ఉంది పూర్తి వివరాలు నేరుగా వచ్చి వెల్లడిస్తాను అని కర్క రమణారెడ్డి అన్నారు.

## కొలిచిన వారికి కొంగుబంగారం

# నక్కల గుట్ట నరసింహస్వామి...!

### హోలీ పర్వదినం రోజున నరసింహ స్వామి జాతర ప్రారంభం

### రెండు రోజులపాటు అత్యంత వైభోపేతంగా నిర్వహణ

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఎల్లాయగూడెం గ్రామ శివారు 16 చింతల తండా గ్రామ పరిధిలో ఉన్న నక్కలగుట్ట పై వెలసిన నరసింహస్వామి కొలిచిన వారికి కొంగుబంగారంగా నిలుస్తున్నాడు. ప్రతి ఏడాది హోలీ పర్వదినం సందర్భంగా నక్కల గుట్టపై నరసింహ స్వామి జాతర అత్యంత వైభోపేతంగా ప్రారంభమవుతుంది. నేడు 25న సోమవారం హోలీ పర్వదినం రోజు సాయంత్రం జాతర ప్రారంభమై రెండు రోజులపాటు అంగరంగ వైభవంగా గుట్ట పై జాతర జరగనుంది. గ్రామంలోని గుట్ట పై జరిగే జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. నేడు సోమవారం హోలీ పర్వదినం రోజున స్వామి వారి కళ్యాణ మహోత్సవం అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని 26న మంగళవారం రోజున స్వామి వారికి అభిషేకం, బండ్లు తిరుగుట తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ బానోతు రమేష్ తెలిపారు. ఈ జాతరకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా సుదూర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ తమ మొక్కులు స్వామి వారికి చెల్లించుకుంటారు.





రెండు రోజులపాటు వైభవంగా జాతర నిర్వహణ

బానోతు రమేష్, ఆలయ కమిటీ చైర్మన్, 16 చింతల తండ



రెండు రోజులపాటు నక్కలగుట్ట నరసింహస్వామి జాతర అత్యంత వైభోపేతంగా జరగనుంది. ప్రతి ఏడాది హోలీ పర్వదినం రోజున జాతర ప్రారంభమవుతుంది. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో జాతరకు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఇప్పటికే జాతరలో ఏర్పాట్లు అన్నింటిని పూర్తి చేసినట్లు తెలిపారు. ఆలయానికి సున్నం, లైటింగ్స్, సౌండ్స్, దుకాణాల కోసం ఏర్పాట్లు, భక్తులకు తాగునీటి సౌకర్యం లాంటి ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. జాతరలో భక్తులు ఇబ్బంది పడకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వాలంటీర్లను నియమించామని భక్తులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన కోరారు.

## హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

### మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

### ఎస్పీ కిరణ్ ఖరే



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 24 మేజర్ న్యూస్: ప్రజలు హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హోలీ పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలకు పోలీసు శాఖ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం నేరమని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని, రసాయన రొంగులను ఉపయోగించొద్దని పేర్కొన్నారు. యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు చేసే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతినీ తెలియజేయాలని సూచించారు. వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ వంటివి మానుకోవాలని, తెలియని వారిపై రంగులు చల్లోద్దని ఎస్పి కిరణ్ ఖరే సూచించారు.

## మంత్రి సీతక్క పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

### జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సాంబశివరెడ్డి



మంగపేట, మార్చి 24, సూర్య(మేజర్ న్యూస్):మహబూబాబాద్ సబ్ రిజిస్టార్ తస్లిమా ఏసీబీ కేసును కొందరు రాజకీయ నాయకులు ప్రతిపక్ష పార్టీలు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకి ఆపాదించటం హాస్యాస్పదమని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సబ్ రిజిస్టార్ తస్లీమా అవినీతి కేసు విషయమై నిజానిజాలు త్వరలోనే తేట తెల్లమవుతాయని అన్నారు. కానీ ఈ లోగా కావాలని కొన్ని రాజకీయ పార్టీలు సామాజిక మాధ్యమాలు వేదికగా సీతక్క పై తప్పుడు ఆరోపణలు చేయటాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి చౌకబారు విమర్శలు సీతక్క స్థాయిని ఎంత మాత్రం తగ్గించవని సాంబశివ రెడ్డి మండిపడ్డారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించనుందని ఈ విషయాన్ని ముందే గ్రహించిన కొందరు కాంగ్రెస్ విజయాన్ని జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు.

## ప్రయివేట్ లెక్చరర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి




### తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్

### రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాస్ గౌడ్

### ఇంటర్ బోర్డ్ అధికారులకు వినతి పత్రం అందజేత

హనుమకొండ టౌన్, మార్చి 24, మేజర్ న్యూస్ : ఇంటర్ పేపర్ వాల్యూవేషన్ కు వచ్చిన ప్రయివేట్ లెక్చరర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఆదివారం తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ పేపర్ వాల్యూవేషన్ కి హాజరయ్యే ప్రైవేట్ లెక్చరర్స్ సమస్యలు పరిష్కరించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా పేపర్ వాల్యూయేషన్ క్యాంప్ ఆఫీసర్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం పులి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పేపర్ వాల్యూయేషన్కు హాజరయ్యే ప్రైవేట్ లెక్చరర్లకు వాల్యుయేషన్ అయి పోగానే గత మాదిరిగానే రెమ్యూనరేషన్ అందించాలి అని అన్నారు. గత సంవత్సరం 20 శాతం కట్ చేశారు వాటిని కూడా ఈ సంవత్సరం కలిపి అందించాలని కోరారు. హోలీ సందర్భంగా సెలవు ప్రకటించడంతోపాటు ప్రతి ప్రయివేట్ అధ్యాపకుడికి ప్రభుత్వం ద్వారా ఐడీ కార్డ్ అందజేసి10 లక్షల జీవిత భీమా ఇవ్వాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16 సెంటర్లలో ఇంటర్మీడియట్ మూల్యాంకనం చేయడం జరుగుతుందని సీనియార్టీని అతిక్రమించి క్యాంపులో డ్యూటీలు ఇస్తున్నారని, దాదాపు 10 నుంచి 20 సంవత్సరాల అనుభవం కలిగిన ప్రైవేట్,గెస్ట్ అధ్యాపకులకు క్యాంపులో ఏ ఈ లు గానే తప్ప, సి ఈ లు గా పై స్థాయి విధులలో పనిచేసే అవకాశం కల్పించకుండా అణచివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పై స్థాయి విధులలో పని చేసే కొంతమంది అధ్యాపకులకు పార్లమెంట్ ఎన్నికల డ్యూటీలు పడినప్పటికీ అక్కడ ఆ డ్యూటీ, మళ్ళీ క్యాంపులో కూడా తమ విధులు చేస్తు నిబంధనలకు విరుద్ధంగా ఓకే సారి డబుల్ డ్యూటీలు చేస్తూన్నారని ఆరోపించారు. అదేవిధంగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో సాంక్షన్ అయినటువంటి వరంగల్ జిల్లా కేంద్రంలోని ఆర్జేడి ఆఫీసును ఒక పై స్థాయి అధికారి తన స్వలాభం కోసం హైదరాబాదుకు తరలించే కుట్ర చేస్తున్నారని ఇప్పటికైనా రాజకీయ నాయకులు అధికారులు స్పందించి వరంగల్లోనే ఆర్జెడి ఆఫీస్ కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్యాట శ్రీనివాస్ , హన్మకొండ జిల్లా అధ్యక్షులు మందపురం సతీష్, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ జిల్లాల అధ్యక్షులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాల ద్వారా సమిష్టితత్వం పెరుగుతుంది



## రాబోయే ఎన్నికలలో సమర్ధవంతం గా పని చేయాలి

## ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ ఐపీఎస్

మహబూబాబాద్,టౌన్,మార్చి 24, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రంనాథ్ కేకన్ ఐపీస్ ఆధ్వర్యంలో ఆదివారం అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య నేతృత్వం లో మహబూబాబాద్ సబ్ డివిజన్ పోలీస్ టీం vs తొర్రూర్ సబ్ డివిజన్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడటం జరిగింది. ఈ





సందర్బంగా ఎస్పీ గారు మాట్లాడుతు మానసిక శారీరకంగా ఉల్లాసంగా క్రీడాలి ఎంతగానో ఉపయోగ పడతాయాన్ని అన్నారు. పోలీస్ ఉద్యోగం ఎన్నో సవాళ్ళను కూడుకున్నదని తమ కర్తవ్యం నిర్వహణ లో భాగంగా రేయింబవళ్ళు పని చేయాల్సి ఉంటుందని అన్నారు. ఇలాంటి క్రీడలు మన నిత్య జీవితంలో భాగంగా చేసుకుంటే మానసికంగా దృడంగా మారి రెట్టింపు ఉత్సాహంతో పని చేసే అవకాశం ఉందని అన్నారు. తొర్రుర్ మరియు మహబూబాబాద్ సబ్ డివిజన్స్ మధ్య జరిగిన పోటీ లో మహబూబాబాద్ సబ్ డివిజన్ 12 ఓవర్లకు 90 పరుగులు తీయగా, తొర్రుర్ జట్టు 91 పరుగులు తీసి విజయం సాధించింది.

# ఏకశిల హై స్కూల్‌లో సహజరంగుల హోళీ వేడుకలు



హనుమకొండ టౌన్, మార్చి 24, మేజర్ న్యూస్: హనుమకొండ కె.యు.సి రోడ్ లోని ఏకశిల హైస్కూల్ లో ఉపాధ్యాయుని ఉపాధ్యయులతో పాటు విద్యార్థినీ విద్యార్థులు చాలా ఉత్సాహంగా సహజ రంగుల హోళి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు తమ ఉపాధ్యాయులతో కలిసి ఒకరికొకరు పలు రకాల సహజ రంగులతో ఆటాపాటలతో హుషారుగా, కేరింతలతో కోలాహాలం చేశారు. అనంతరం ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరీ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రకృతిలో అందాలన్నీ ఆవిష్కరించే వసంత ఋతువు ప్రవేశించిన తర్వాత జరుపుకునే తొలిపండుగ హోళీ పండుగ అన్నారు. భారతదేశంలో ముఖ్యమైన పండుగలలో ఒక్కటైన రంగుల పండుగ హోళీ చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా జరుపుకునే పండుగ అని, కృత్రిమ రంగులలో వాడే కెమికల్స్ వల్ల కళ్ళు దెబ్బ తినడంతో పాటు చర్మ వ్యాదులు కూడా వస్తాయని అన్నారు. కావున విద్యార్థులు, ప్రతిఒక్కరు ప్రకృతిలో లభించే వివిధ పూల ద్వారా తయారుచేసిన సహజ రంగులతో హోళీని జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ అందరికీ హోళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి , ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి,



ఉపాద్యాయని ఉపాద్యాయులు స్వప్న, కల్పన, స్వాతి, జ్యోతి, సుమలత, మమత, వేణుగోపాల స్వామి, విద్యారులు తదితరులు పాల్గొన్నారు.



## పరకాల మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పసుల విజయ

పరకాల, మార్చి 24, సూర్య న్యూస్: పరకాల మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా మాజీ వార్డు మెంబర్ పసుల విజయను ఎమ్మెల్యే రేవూరి ఆదేశాల మేరకు నియమిస్తు జిల్లా అధ్యక్షురాలు బంక సరళా దేవి ఉత్తర్వులు జారీ చేయ గా ఆదివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఉత్తర్వుల కాపిని పసుల విజయకు అందచేశారు. ఈ సందర్భంగా పసుల విజయ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్య క్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, పట్టణ అధ్య క్షులు కొయ్యడ శ్రీనివాస్ , కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, పసుల లావణ్య రమేష్ లకు కృతజతలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ తీసుక రావడానికి కృషి చేస్తానని తెలిపారు.

## భారతీయ జనతాపార్టీ ఓబిసి కమిటీల ఏర్పాటు



మహబూబాబాద్,టౌన్,మార్చి 24, మేజర్ న్యూస్ (సూర్య): భారతీయ జనతాపార్టీ జిల్లా ఓ.బి.సి. మోర్చ కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన మహబూబాబాద్ జిల్లాలో బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల కార్యాచరణ గురించి చర్చించారు. మోదీ చేస్తున్న అభివృద్ధి గురించి దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుందని మోదీ పార్లమెంట్ ఎన్నికలలో ఓ.బి.సి.లు అంతా కలిసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను 400 స్థానాలలో గెలిపించి 3వ సారి మోదీ ప్రధానిని చేయడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అలాగే ఓ. బి.సి.లు అందరు కార్యోన్ముఖులై మోదీ ప్రధాని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల ఓ.బి.సి. కమిటీలను ప్రకటించారు. మండల అధ్యక్షులుగా మహబూబాబాద్, గోగుల దేవేందర్. కేసముద్రం, ముత్యం ఉమేష్. నెల్లికుదురు బొమ్మరాజు నాగన్న. ఇనుగుర్తి, తుమ్మనపల్లి పూర్ణాచారి. డోర్నకల్, ఊడ్గుల శ్రీనివాస్. సీరోలు, వర్రె యాకయ్య. చిన్నగూడూరు, నాగులపాటి శివయ్య. మరిపెడ, సొంటి రజనికాంత్. నర్సింహులపేట, జక్కి సాయి. కురవి, తాడబోయిన నాగరాజు. గార్ల, యంగల బుచ్చిబాబు. తొర్రూరు, గుండా సురేష్. కొత్తగూడ, మామిడి యాకన్న. గంగారం, సిద్దోజు ప్రకాశ్. అలాగే పట్టణ అధ్యక్షులుగా మహబూబాబాద్ టౌన్ మనుగొండ యాకన్న. డోర్నకల్ టౌన్, రెడ్లబోయిన భద్రం ఓ బి సి కమిటీలోని సభ్యులుగా నియమించబడ్డారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత ఇద్దరు పై కేసు నమోదు

చిట్యాల, మార్చి 24 మేజర్ న్యూస్: మండలం లోని నైన్ పాక గ్రామ శివారు నుంచి అక్రమంగా తరలిపోతున్న రెండు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గంధమనేని శ్రవణ్ కుమార్ తెలిపారు. ఆదివారం మండలంలోని నైన్ పాక గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా చైన్ పాక గ్రామం నుంచి 2 ఇసుక ట్రాక్టర్లు వస్తుండగా వాటిని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లభించలేదని అన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న అందుకుతండ గ్రామానికి చెందిన భూక్య సమ్మయ్య డ్రైవర్ కమ్ యజమాని, అదే గ్రామానికి చెందిన హట్కర్ రాజేష్ డ్రైవర్ కమ్ యజమాను లపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ తరలించినట్టు ఎస్సై తెలిపారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ యాకయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## మెపా తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జీగా చెన్నబోయిన శ్రీనాథ్ ముదిరాజ్

కేసముద్రం, మార్చి 24, మేజర్ న్యూస్ (సూర్య): హైదరాబాద్ లోని మెపా కేంద్ర కార్యాలయంలో జరిగిన ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ (మేపా) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామానికి చెందిన చెన్నబోయిన శ్రీనాథ్ ముదిరాజ్ ను మెపా తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇంఛార్జిగా రాష్ట్ర కమిటీ తీర్మానం మేరకు నియమిస్తూ,మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి బోట్ల పల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్,గౌరవ అధ్యక్షులు డా.బోయిని జగన్ మోహన్ ముదిరాజ్ లు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా చెన్నబోయిన శ్రీనాథ్ ముదిరాజ్ కు ఆయన అభిమాను లు ,ముదిరాజ్ పెద్దలు , స్నేహితులు అందరూ కులాలకు,సంఘాలకు అతీతంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనాథ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. జాతి అభివృద్ధి ఐక్యత కోసం అందరినీ కలుపుకుని ముందుకు వెళతామని, అలాగే ముదిరాజ్ ల రిజర్వేషన్ సాధన కోసం కలిసి కట్టుగా కృషి చేస్తానని, అందుకోసం ఐక్య ఉద్యమాలు చేస్తామని అన్నారు.మెపా అభివృద్ధి కోసం సోషల్ మీడియా పాత్ర ను దిగ్విజయం చేస్తానని అన్నారు.తనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు రాష్ట్ర కమిటీ సభ్యులకు,రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్, ప్రధాన కార్యదర్శి సంజీవన్ కుమార్,గౌరవ అధ్యక్షులు డాక్టర్ జగన్ మోహన్ ముదిరాజ్ లతో పాటు అన్ని జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల కు,వివిధ మండలాల, గ్రామాల మెపా బాధ్యులకు శ్రీనాథ్ ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా హోలి సంబరాలు



వరంగల్ టౌన్ మార్చ్ 24 మేజర్ న్యూస్ (సూర్య): హోళీ పర్వదినం సందర్భంగా వరంగల్ పిన్నవారి వీధిలో కాముని దహన కార్యక్రమం స్థానికుల కోలాహలం డప్పు చప్పుల్ల మధ్య జరిగింది. 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో హోలీ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం డివిజన్లోని పిల్లలకు, స్థానికు లకు హోలీ రంగులతో పాటు మిఠాయిలు పంపిణీ చేసి హోలీ శుభాకా ంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మన సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేసే కార్పొరేటర్ గందె కల్పన నవీన్ మాట్లాడుతూ దేశమంతా చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకునే సంబరాల పండుగే ఈ హోలీ పండుగని మన ఆచార వ్యవహారాలను సాంప్రదాయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని అనదిగా వస్తున్న ఆచారాలను మనం పాటించినప్పుడే భావితరాల పురోభివృద్ధి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఫలని సేవాదళ్ అధ్యక్షులు బొడ్ల రవీంద్రనాథ్, శ్రీనాథ్, రాధే శ్యాం, పురప్రముఖులు పాల్గొన్నారు.



# మీడియా సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్



మహబూబాబాద్, రూరల్, మార్చి 24, మేజర్ న్యూస్ (సూర్య): పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణం, గ్రౌండ్ ఫ్లోర్ రూమ్ నెంబర్ (31) లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మొదటి అంతస్తు లో ఉన్న కంట్రోల్ రూమ్లు ను శనివారం రాత్రి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు సమాచారం అందించడం కోసం, వివిధ రాజకీయ పార్టీల ప్రచార అనుమతుల నిమిత్తం మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ మరియు మీడియా సెంటర్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.ఎన్నికలు సజావుగా సాగడంలో మీడియా కీలకపాత్ర వహించాల్సి ఉంటుందని,అందుకు ప్రతి ఒక్క పాత్రికేయులు సహకరించాలని ఆయన కోరారు.ఆయన వెంట అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ ఫీల్ పబ్లిసిటీ ఆఫీసర్ సూరినేని శ్రీధర్, ఎంసీఎంసీ నోడల్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, ఏంసిసి నోడల్



ఆఫీసర్ నర్మద, తదితరులు ఉన్నారు.

# నేటి నుంచి ఎర్రగట్టు గుట్ట జాతర



## నేటి నుంచి 29 వరకు బ్రహ్మోత్సవాలు

హనుమకొండ , మార్చి 24, సూర్య న్యూస్: హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం భీమారంలోని స్వయం భూ శ్రీ ఎర్రగట్టు గుట్ట వేంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలను ఈ నెల 25(నేటి ) నుండి 29 వరకు నిర్వహిం చనున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. గతేడాది మూడు లక్షల పైచిలుకు భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ ఏడాది భక్తుల మరింత గా పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇందుకు దేవాదాయ శాఖ ఏర్పా ట్లు చేసింది . జాతర ప్రతి ఏడాది హోలీ పర్వదినాన ప్రారం భమై ఐదు రోజులు పాటు జరుగుతుంది. కాకతీయ కాలం కంటే ముందు నుంచే ఇక్కడ జాతర జరుగుతున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. అంతేకాకుండా జాతర ను పురస్కరించుకొని సోమవారం రాత్రి 10 గంటల వరకు హసన్పర్తి భీమా రం గ్రామాల నుంచి స్వామి వారి అమ్మ వారి రథాలు ఎర్రగట్టు గుట్ట జాత రకు చేరుకుంటాయని ఆలయ అర్చకులు తెలిపారు. రాత్రి 11.48 గంటలకు శ్రీదేవి-భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని ఆల య అర్చ కులు వైభవంగా నిర్వహిస్తారు. జాతర కు రెండు రోజుల ముందే ఆలయ ప్రాంగణంలోపలు దుకాణాలు వెలిశా యి. అయితే జాతరకు ఈ సారి చైర్మన్



నియమించకుండా దేవాదాయ శాఖాధికారులు ఉత్సవ కమిటీ ని ఏర్పాటు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులుగా హసన్పర్తి, భీమారం గ్రామాలకు చెందిన ఆరెల్లి వెంకటస్వామి, వేల్పుల సదానందం, పెద్దమ్మ సురేష్, మూల సరోత్తం రెడ్డి, అల్లం సాయి చరణ్ పటేల్, పెనుగుల అశోక్ కుమార్, సంగాల ప్రశాంత్ కుమార్, చల్లా సుమంత్ యాదవ్, అటికం శ్రీనాథ్ గౌడ్, కనపర్తి రాజు, జన్ను శైలజ,వింజమూరి రమణ, ఆరుట్ల శ్రీనాథచా ర్యులు, వేదాంతం పార్థసారధాచార్యులను దేవాదాయ శాఖాధికారులు నియమించారు.